మిటుతున్నట్టుగా అనిపించింది

చాలా అంది

నో ఒక్క సంతకంతో వదిలేస్తామా యిదిగో ఎస్కార్ట్ సర్టిఫికెటో ఫిలప్ చేసి సంతకం చేయండి

ప్రతిసారి చెక్ తీసుకుంటున్నా క్రొత్త ఏం బుర్రో ' అనుకున్న మాట వినిపించేసరికి చెప్పడానికేకదా మాకు జీతాలు అన్నాను

ఆ అమ్మాయి నవ్వేసింది – అంతేనా, రేపొద్దున్న మా కార్యక్రమం విని దాని మీద రిపోర్ట్ వ్రాసి మా జాతకాలు తేల్చేయడానికీను – అని రెవెన్యూ స్టాంపు కోసం యిరవై పైసలిచ్చింది

ఫరవాలేదండి

లెక్క లెక్కే

సర్టిఫికెట్ ఫిలప్ చేయగానే నీలం చొక్కా 'ఎస్కార్ట్ సిగ్నేచర్' దగ్గర సంతకం పెట్టింది బదులుగా 'థాంక్స్' ప్రవీణ కంఠం అతనితో

అదేమిటి ఎస్కార్ట్ సంతకం పెడితే థ్యాంక్స్ అంటోంది – ఏదో అనుమానం ఎద తలుపులు తట్టింది

ఇక మాకు శలవిప్పిస్తారా

నో అందామనుకున్నా – కానీ అన్లేదు

ఆ అమ్మాయి చెక్ తీసుకోవడం, వెళ్ళిపోవడం అన్నీ వెంట వెంటనే ప్రోగ్రామ్ తరువాత అనౌన్స్‌మెంట్‌లా జరిగిపోయాయి

వాళ్ళిద్దరూ కళ్ళ ముందు నుంచే వెళ్ళిపోయారు

ఆఫీసులో ఆ అమ్మాయి గురించి అనుకున్న మాటలు గుర్తొచ్చాయి

ఎందుకో తలపోటు మొదలయింది

సీట్లో కూర్చో బుద్ధి కూడా కాలేదు

వేడివేడి కాఫీ ఓ టాబ్లెట్

ఆలోచనలను చల్లబరచడానికి పట్టాలు తప్పుతున్న మనసును మార్గంలోకి లాక్కు రావటానికి

కొద్ది రోజుల తరువాత

కేలండరులో రెండు కాగితాలు కదిలాయి

ఏదో సంగీత రూపకంలో పాడటానికని వచ్చింది ప్రవీణ

ఈసారి ఆమెతో మరో వ్యక్తి పసుపు చొక్కా

ఈసారి ఎస్కార్ట్స్ సంతకం అతనిది సంతకం చేసేసి వెళ్ళిపోయి అతను బయట వెయిట్ చేస్తున్నాడు

అతనికి నిముషాలు ఎలా గడుస్తున్నాయో మరి నాకు తెలియదు

ఏమండీ మీరు ఏమి అనుకోనంటే ఓ మాట అనుమానాన్ని కాస్త కదిపాను

అడగండి సందేహం దేనికి ప్రవీణ మాటలో ధైర్యం కొట్టొచ్చినట్టు కనిపించింది

ఎస్కార్ట్‌గా వచ్చిన ఆయన మీకు ఏమవుతారో తెలుసుకోవచ్చా అబ్బే ఏంలేదు పోలికలుంటేనూ –

– మొదటిది చాలా సేపట్నుంచి పీకుతున్న అనుమానం దానిని కప్పిపుచ్చుకోడానికి రెండోది అబద్ధం

ఈసారి ప్రవీణ ఓ నవ్వు నవ్వింది

నా ప్రశ్న అంత జోక్‌గా ఉందా అడిగాను

కాదు మళ్ళీ నవ్వులొంచే రాలేక వచ్చిందా మాట

'అరె ఏమిటి మేడమ్ చెప్పయినా నవ్వండి నవ్వయినా చెప్పండి

ఆ నవ్వుకి ఓ నాలుగు ఆపీసు ముఖాలు నాకోసె అదోలా చూశాయి డ్యూటీ రూమ్ ముందు నుంచి పనిలేకపోయినా వెడుతూ అల్లబోయే కథకి ప్లాట్ దొరుకుతుందేమోనన్న ఆశతో

– అప్పటికే నా బ్రహ్మచారి జీవితానికి వున్న నాలుగు కథలకి మరో రెండు అతికించడానికి

ఓ అమ్మాయితో మాట్లాడటం తప్పు

చూడటం నేరం

పలకరిస్తే ప్రేమ

నవ్వితే మరేదో

క్రొత్త అర్థాలు చెప్పే డిక్షనరీ మా ఆఫీసు

ఆ ముఖాలలో భావాలు వికృతంగా కనిపించేసరికి నాకు అసహ్యమేసింది

నిజం చెప్పమంటారా అబద్ధం చెప్పమంటారా ప్రవీణ

భలేవారే మీరు ఏం చెప్పినా నిజమనే అనుకుంటాను

అది నా మీద నమ్మకమా మీ అమాయకత్వమా కొంపదీసి – మళ్ళీ ఓ నవ్వు

ఆ నవ్వులో సరిగమలున్నాయి

చూడండి ఒక అమ్మాయి గడప దాటి బయటి కొచ్చిందంటే నలుగురూ నాలుగు రకాలైన కామెంట్స్ విసిరేవారే మా ఇంటికి మగదిక్కు, పెద్ద దిక్కు నాన్నగారే ఆయన రిటైరయ్యారు వచ్చే కొద్ది పెన్షను, ఆయన ఓపిక లేకపోయినా తెచ్చుకుని చెప్పే ట్యూషన్లు అంతే అక్క పెళ్ళికని చేసిన అప్పు యింకా అప్పుగానే వుంది సంగీతం మీద నాకుండే శ్రద్ధవల్ల ఈ డబ్బు ఈ రోజున మా కుటుంబానికి ఉపయోగపడుతోంది బస్సు దిగగానే వెంటబడే వాళ్ళు యికిలించే వాళ్ళు ఏవేవో మాటలు అనేవాళ్ళు వాటి నుంచి తప్పించుకోడానికి ఒకటే మార్గం కనిపించింది ఏదోలా కల్పించుకునైనా సరే వారితో ఏదో మాట్లాడేయాలి – అదే పని చేస్తున్నాను మీరా 'ఎస్కార్ట్స్' లేకుండా మొత్తం ఎమవుంట్ యివ్వరు నేను మా చెల్లినో, తమ్ముడినో తీసుకురాలేక కాదు తీసుకొస్తే నాతోబాటు బస్సు చార్జిలూ అవీ వాళ్ళను తీసుకొచ్చి ఈ డబ్బు ఖర్చు చేయడం యిష్టంలేదు ఎందుకంటే – ఒక నెల బియ్యం ఖర్చైనా కొంత వెళ్ళిపోతుంది – అందుకే బస్సు దిగగానే యిలా వెంటబడే వాళ్ళలో ఒకర్ని పరిచయం చేసుకుని నా గురించి నేనే ఓ కథను కల్పించుకుని చెప్పుకుని ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకుని యిక్కడకు వస్తున్నాను

ఆమె చెబుతున్నది వినేసరికి చాలా జాలేసింది – నవ్వే ఆ పెదవుల వెనుక యింత కథుందా అనిపించింది

చదువుకున్నవాడినై వుండి నేనే ఆమె కూడా వచ్చేవారిని చూసి ఒరత్తంగా అంచనా వేశానేమో ఓ మనిషిని గురించి ఆలోచించేటప్పుడు ముందు వారిని ఉన్నతంగా ఊహించడం ఎందుకు చేతకాదో అని తిట్టుకున్నాను అందులో నన్నూ చెర్చుకున్నాను

'మీరు కోరి ప్రమాదం తెచ్చుకోవటం లేదు కదా

హుఁ ప్రమాదం ఏది కాదు ప్రమాదం ఆడది ఒంటరిగా వెళ్ళకుండా ఎప్పుడూ చెల్లినో, తమ్ముడినో వుంచుకోవాలా కూడా అయినా నేనేం తప్పు చేస్తున్నట్టు అనుకోవటం లేదు మనిషి బలహీనతలు తెలుసును కనుక వాటిని ఆధారం చేసుకుని, నాకు నేనుఁ ధైర్యంగా ముందుకు వెళ్ళగలుగుతున్నాను అన్నట్టు మర్చేపోయాను సాయంకాలం విజయనగరంలో నా లలితసంగీత కచేరి వుంది చాలా పెద్దవాళ్ళని యిన్వైట్ చేయడం జరిగింది ఒక రకంగా సెలెక్షన్స్ కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమమే ఈ కచేరి నాకో ఉద్యోగం తెచ్చి పెడితే నేను అదృష్టవంతురాలినే మా నాన్న చిన్న సంపాదనకి తోడు నిలిచినట్టవుతుంది ఆపై బగవంతుడి దయ ఇదిగో కార్డు రావడానికి ప్రయత్నించండి సారీ మీకు నా హిస్టరీ చెప్పి టైమ్ వేస్ట్ చెశానేమో

నో నో అదేంకాదు"

వస్తానండి" వెళ్ళిపోయింది

అయిదు – పది నిముషాల తర్వాత

ఫోను మ్రోగింది

'కాకినాడ నుంచి ట్రంకాలా హలో ఆఁ ఇది ఆలిండియా రేడియో స్టేషనే ఏమిటి కుమారి ప్రవీణ ఆఁ లైట్ మ్యూజిక్ ఆర్టిస్ట్ ఆఁ ఏమిటి వాళ్ళ

నాన్నగారు నాన్నగారికి హార్ట్ ఎటాక్ ఏమిటి పోయారా అయ్యయ్యో ఆఁ అలాగే వెంటనే తెలియజేస్తాను

ఈ దారుణ వార్త ఎలా చెప్పాలో తెలియక ఎలాగైనా చెప్పక తప్పదు కనుక గేటుకూడా దాటి వుండదని ప్రవీణకోసం పరిగెత్తాను

కనిపించలేదు

రికార్డింగవగానే విజయనగరంలో జరిగే లలితసంగీత కచేరికి వెడుతున్నానని చెప్పిన విషయం గుర్తొచ్చింది

ఆ వార్త అందజేస్తే –

కచేరిలో పాడలేక – ఉద్యోగావకాశాన్ని పోగొట్టినట్టవుతుందేమో పోయిన తండ్రి ఎలాగూ ఎంత బాదపడినా రాడు

కానీ ఆ అమ్మాయి టాలెంట్‌క ఉద్యోగం వస్తుంది వచ్చి తీరుతుంది

జీవితానికో గమ్యం చూపించే ఉద్యోగమే తండ్రి మరణవార్తకన్నా ముఖ్యమనిపించింది నాకు ఆ సమయంలో

ఆలస్యమైనా ఫరవాలేదు –

కచెరి అయ్యాకే ఈ విషయం తెలియాలనే నిర్ణయం తీసుకున్నాను

కచెరికి రమ్మని ప్రవీణ యిచ్చిన ఇన్విటేషన్ కార్డు మీద అప్రయత్నంగానే కన్నీటి బొట్లు రాలాయి □